విద్యుత్‌లైన్ల విస్తరణ ఏది?



రోడ్డుపక్కన వృథాగా విద్యుత్ స్తంభాలు

- నత్తనడకన కొనసాగుతున్న పనులు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో పురప్రజలు

బెల్లంపల్లి: బెల్లంపల్లి మున్సిపాలిటీలో విద్యుత్‌లైన్ల విస్తరణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. మున్సిపాలిటీలోని 34 వార్డుల పరిధిలో దాదాపు 1.90 లక్షల మందికి పైగా జనాభా నివాసం ఉంటున్నారు. ఒక్కో బస్తీలో ఇళ్ల నిర్మాణాలు జోరుగా సాగుతుండడంతో పట్టణ విస్తరణ దినదినం వృద్ధి చెందుతోంది. అందుకు తగినట్లుగా కొత్తగా విద్యుత్‌లైన్లు విస్తరించాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఇందుకు మున్సిపల్, డిస్కం అధికారులు సంయుక్తంగా కొన్నినెలల క్రితం సర్వే చేసి అంచనా వేశారు. కాగా ప్రస్తుతం చేపట్టిన విద్యుత్ పనుల నిర్వహణ మందకొడిగా సాగుతుండడంతో ఎప్పటి వరకు పూర్తవుతుందన్నది ప్రశ్నార్థకంగా మారింది.

రూ.1.80 కోట్లతో ప్రతిపాదనలు

మున్సిపాలిటీలో విస్తరించిన ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయడం, శిథిలావస్థకు చేరిన స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు వేసేందుకు రూ.1.80 కోట్ల అంచనాతో డిస్కం అధికారులు ప్రతిపాదనలు చేశారు. పనుల నిర్వహణకు మున్సిపాలిటీ నుంచి నిధులు డిస్కంకు చెల్లిస్తే టెండర్ పిలిచి కాంట్రాక్టర్ల ద్వారా పనులు చేయించాలని నిర్ణయించారు. మున్సిపాలిటీ వ్యాప్తంగా కొత్తలైన్ల ఏర్పాటు కోసం దాదాపు 1,400 కరెంట్ స్తంభాలు అవసరమని నిర్ధారణకు వచ్చారు. అయితే నాలుగు నెలల క్రితం స్తంభాలు, సామాగ్రి కోసం పట్టణ ప్రగతి నిధుల నుంచి కొంతమొత్తం డిస్కం అధికారులకు చెల్లించారు. వాటితో కొన్ని స్తంభాలు తీసుకువచ్చి రోడ్డుపక్కన వృథాగా పడేసారు. నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభం కాకపోవడంతో మున్సిపల్, డిస్కం అధికారుల పనితీరుకు అద్దపడుతోందని పురప్రజలు పేర్కొంటున్నారు.

పొంతనలేని లెక్కలు..

విద్యుత్‌లైన్లకోసం డిస్కంకు చెల్లించాల్సిన డబ్బుల లెక్కకు పొంతన లేకుండా పోతోంది. రూ.40 లక్షలు చెల్లించినట్లు డిస్కం ఏఈ చెబుతుండగా రూ.కోటి వరకు అప్పగించామని మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారి పేర్కొంటున్నారు. ఇద్దరు అధికారులు చెబుతున్న లెక్కల్లో వాస్తవం ఎంత అనేది రుఢీ కావాల్సి ఉంది. ఇప్పటి వరకు చెల్లించిన డబ్బుల తాలూకు పనులు నిర్వహించడంలో నిర్లక్ష్యం చోటు చేసుకోవడం విమర్శలకు తావిస్తోంది. మున్సిపాలిటీ వ్యాప్తంగా ఇళ్ల నిర్మాణాలు జరుగుతుండటంతో దాదాపు ప్రతీవార్డులోనూ విద్యుత్‌లైన్ పనులు నిర్వహించాల్సిన అవసరం ఏర్పడింది. పనులు వేగవంతంగా నిర్వహించకుండా అలసత్వం ప్రదర్శిస్తుండటంతో పురప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ లైన్ల పనులు సాగేలా ఇరు శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పనుల నిర్వహణ డిస్కంలదే

విద్యుత్ లైన్ల పనుల నిర్వహణ పూర్తిగా డిస్కం అధికారులకే అప్పగించాం. ముందస్తుగా వేసిన అంచనా ప్రకారం ఇప్పటి వరకు డిస్కంకు రూ.కోటి వరకు చెల్లించాం. అయితే పేమెంట్ జరిగిన విషయం మాత్రం స్పష్టంగా తెలియదు. పనులు పూర్తి చేసిన తర్వాత డిస్కం అధికారులు ఎక్కడెక్కడ ఎంతమేర చేశారో నివేదిక అందజేస్తారు.

– సందీప్, ఏఈ, బెల్లంపల్లి మున్సిపాలిటీ

పనులు జరుగుతున్నాయి

మున్సిపాలిటీలో విద్యుత్ లైన్ల విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. మున్సిపాలిటీ నుంచి ఇప్పటి వరకు డిస్కంకు రూ.40 లక్షలు మాత్రమే చెల్లించారు. వాటితో సామగ్రి తెప్పించి పనులు నిర్వహిస్తున్నాం. పేమెంట్ చేసిన ప్రకారంగానే పనులు చేపడుతున్నాం. మరో పక్షం రోజుల్లో ప్రస్తుతం చేపట్టిన పనులను పూర్తి చేస్తాం.

– శ్రీనివాస్, డిస్కం ఏఈ, బెల్లంపల్లి పట్టణం

ప్రతిఒక్కరూ కంటిపరీక్షలు చేయించుకోవాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్



రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్



శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య

బెల్లంపల్లిరూరల్: కంటి వెలుగు శిబిరాల్లో ప్రతిఒక్కరూ పరీక్షలు చేయించుకునేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం చంద్రవెల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకునేలా గ్రామీణులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమం వందశాతం విజయవంతం కావడానికి సమష్టిగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కుమారస్వామి, ఎంపీడీవో రాజేందర్, సర్పంచ్ అశోక్ గౌడ్, హెచ్‌ఈవో సమ్మయ్య, ఎంపీవో శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బెల్లంపల్లిరూరల్: గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు శిబిరాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. గురువారం బెల్లంపల్లి మండలం చంద్రవెల్లిలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి కళ్లల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత కంటి వెలుగు చేపట్టిందన్నారు. సంపూర్ణ ఆరోగ్య రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ సత్యనారాయణ, సర్పంచ్ అశోక్‌గౌడ్, ఎంపీడీవో రాజేందర్, హెచ్‌ఈవో సమ్మయ్య, కంటి వెలుగు సిబ్బంది అలేఖ్య, శివగణేశ్ పాల్గొన్నారు.

వేమనపల్లి: గొర్లపల్లి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ మోర్ల పద్మ ప్రారంభించారు. ఎంపీడీఓ లక్ష్మయ్య శిబిరాన్ని సందర్శించి వందశాతం పరీక్షలు చేసేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. మెడికల్ ఆఫీసర్ వారిఫ్‌ఖాన్, ఏపీఓ సత్యప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, రాంశెట్టి బాపు పాల్గొన్నారు.

11వ వార్డులో కంటి వెలుగు

రామకృష్ణాపూర్: క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు శివాజీనగర్‌లో కంటి వెలుగు శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, కౌన్సిలర్ గడ్డం సంపత్, తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్‌రూరల్: మండలంలోని సుద్దాలలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాంరెడ్డి సందర్శించి కంటి పరీక్షలు చేయించుకున్నారు. వారి వెంట సర్పంచ్ పోలు అర్చన, రవి ఉన్నారు.

భీమారం: మండలంలోని ధర్మారం కంటి వెలుగు కేంద్రంలో డాక్టర్ శ్వేత గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి మధునయ్య, వైద్యసిబ్బంది విజయ, స్వప్న పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు వరం ‘కల్యాణలక్ష్మి’

- ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

దండేపల్లి: పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి పథకం ఓ వరం లాంటిదని ఎమ్మెల్యే దివాకర్‌రావు అన్నారు. మండలంలోని 132 మంది లబ్ధిదారులకు గురువారం చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, రైతుసమితి జిల్లా కన్వీనర్ గురువయ్య, పీఏసీఎస్ చైర్మన్ లింగన్న, తహసీల్దార్ హన్మంతరావు, ఉపసర్పంచ్ భూమన్న, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం తెలంగాణ

శ్రీరాంపూర్: ప్రజా సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే దివాకర్‌రావు అన్నారు. గురువారం ఆయన శ్రీరాంపూర్ బస్టాండ్‌లోని మున్సిపల్ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో 185 మందికి సింగరేణి ఇళ్ల స్థలాల పట్టాలు, 20 మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, కమిషనర్ రమేశ్, కౌన్సిలర్లు పూదరి కుమార్, బెడక లక్ష్మి, బౌతు లక్ష్మి, వంగ తిరుపతి, పంబాల గంగ, మహేశ్, బండి పద్మ, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు కమలాకర్‌రావు, మల్లెత్తుల రాజేంద్రపాణి, హైమద్, బండి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

పాతమంచిర్యాల: ప్రజా ఆరోగ్యంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని ఎమ్మెల్యే దివాకర్‌రావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యకళాశాలలో ఏర్పాటు చేసిన సీపీఆర్, లైఫ్ సేవింగ్ టెక్నిక్ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, ట్రెయినీ కలెక్టర్ గౌతమి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుబ్బరాయుడు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ సులేమాన్, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిశ్చంద్రతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాలకు వైద్యకళాశాల మంజూరు కావడం సంతోషకరమన్నారు. కలెక్టర్ బదావత్ సంతోశ్ మాట్లాడుతూ గుండెపోటుకు గురైన వారిని సీపీఆర్, లైఫ్‌సేవింగ్ టెక్నిక్స్ వలన ప్రాణాపాయం నుంచి రక్షించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నీరజ, డాక్టర్ సునీత, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఆర్ఎంవో డాక్టర్ శ్రీమన్నారాయణ మున్సిపల్ కౌన్సిలర్ అనిత , జిల్లా మాస్ మీడియా అధికారి బుక్కా వెంకటేశ్వర్లు వైద్య కళాశాల విద్యార్థులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి



మాట్లాడుతున్న మద్దెల భవాని

మందమర్రిరూరల్: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రికి వెళ్లే దారిలో ఊర చెరువును ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని బీఎస్పీ జోనల్ కన్వీనర్ మద్దెల భవాని అధికారులను కోరారు. గురువారం సాక్షిలో వచ్చిన ×ప్రభుత్వ భూమిలోనే వెంచర్¶ అనే కథనానికి స్పందించిన ఆమె ఊరచెరువు వద్దకి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ విప్ అండదండలతోనే ఏజెన్సీ ప్రాంతమైన మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే ప్రభుత్వ భూమిని గుర్తించి స్వాధీనం చేసుకోవాలని, అక్రమంగా నిర్మించిన ప్రహరీ కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట వినోద, తదితరులు ఉన్నారు.

నేడు ‘డబుల్’ లబ్ధిదారుల ఎంపిక

మంచిర్యాలఅగ్రికల్చర్: ఈ నెల 17న శుక్రవారం ఉదయం 9.30 గంటలకు జిల్లాలోని పాత మంచిర్యాలలో ఉన్న పద్మావతి గార్డెన్స్‌లో లాటరీ పద్ధతిలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు మంచిర్యాల మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. టోకెన్లు పొందిన అర్హులైన మహిళా దరఖాస్తు దారులు తమ టోకెన్లు, ఆధార్‌కార్డు జిరాక్స్ వెంట తీసుకురావాలని సూచించారు. టోకెన్లు ఉన్న వారిని మాత్రమే లోనికి అనుమతించడం జరుగుతుందన్నారు. లాటరీ ద్వారా ఇళ్లు కేటాయించబడినప్పటికీ తప్పుడు సమాచారం ఇచ్చిన వారి ఇళ్లు రద్దు చేయడమే కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

వివేక్ హయాంలోనే డిగ్రీ కళాశాల ఏర్పాటు

చెన్నూర్: వివేక్ వెంకటస్వామి హయాంలోనే మండలంలోని కిష్టంపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మించారని బీజేపీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కిష్టంపేట, కొమ్మెర గ్రామాల్లో విద్యుత్ సబ్‌స్టేషన్లు, బతుకమ్మ వాగుపై వంతెన నిర్మించారన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాపర్తి వెంకటేశ్వర్, పట్టణ అధ్యక్షుడు సుశీల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కొంపల్లి బానేశ్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని సాధించాలి

చెన్నూర్: విద్యార్థులు చదువుపై శ్రద్ధపెట్టి అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలల ఆర్సీవో గోపినాధ్ అన్నారు. గురువారం స్థానిక గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో మంచిర్యాల డీసీవో శ్రీధర్, ఎంఈవో కొమ్మెర రాధాకృష్ణమూర్తి, పాఠశాల ప్రిన్సిపాల్ కేవీఎం ప్రకాశ్‌రావు, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కరుణాకర్, మద్దూరి సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సమ్మె నోటీసు అందజేత

కాసిపేట: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్(వీఓఏ)ల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఐకేపీ ఏపీఎం వెంకటేశ్ అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ఐకేపీ వీఓఏల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 16, 17, 18 రోజుల్లో సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం ఏపీఎంకు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీఓఏలు స్వరూప, కవిత, విజయ, నగేష్, అంజన్న, తదితరులు పాల్గొన్నారు.

వీవోఏలకు కనీస వేతనం ఇవ్వాలి

జైపూర్: వీవోఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం సంఘం జిల్లా అధ్యక్షుడు కుంటాల కుమార్ సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రామటెంకి భీమరాజు, గోలి మాధవ్‌రెడ్డి, కోశాధికారి శ్వేత, రమేశ్, వజ్ర, వెంకటలక్ష్మి, సుజాత, కవిత, తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ జీఎంకు సన్మానం

శ్రీరాంపూర్: సింగరేణిలో జీఎం(పర్సనల్)గా పనిచేసి ఫిబ్రవరిలో రిటైరైన ఆనంద్‌రావును గురువారం అధికారులు ఘనంగా సన్మానించారు. సీసీసీలోని సింగరేణి గెస్టు హౌజ్‌లో ఏరియా జీఎం సంజీవరెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, డీజీఎం(పర్సనల్) అరవిందరావు, పర్సనల్ డిపార్టుమెంట్ అధికారులు దేవేందర్‌రెడ్డి, రాజేశ్, ప్రకాశ్, పిట్ సెక్రటరీ పీవీ రావు పాల్గొన్నారు.

ఆరోగ్యం, భద్రతపై అవగాహన

మంచిర్యాలటౌన్: పట్టణంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గురువారం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పీఈటీలు, పీడీలకు ఆరోగ్యం, భద్రతపై అవగాహన కల్పించినట్లు స్పోర్ట్స్ అధికారి బండ జీవరత్నం తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ ఆదేశానుసారం సహాస్ సెఫ్టీ క్లబ్ ఫౌండేషన్ సౌజన్యంతో ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీలు గంగాభవాని, ధనలక్ష్మి, ఏసీఎంవో రాజమౌళి, ప్రత్యేక అధికారి మడావి శంకర్ పాల్గొన్నారు.

పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

బెల్లంపల్లి: పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు గురువారం ఎంఈవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. బెల్లంపల్లిలో మరో పాఠశాల పేరుపై శ్రీ చైతన్య పాఠశాలను నిర్వహిస్తూ కనీస సౌకర్యాలు కల్పించకుండా విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీహెచ్ శ్రీనివాస్, బి.ప్రవీణ్‌కుమార్, పి.నితీష్, బి.అభిరామ్, తదితరులు పాల్గొన్నారు.


ఎస్టీపీపీలో భద్రత వారోత్సవాలు

జైపూర్: మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంటులో గురువారం భద్రత వారోత్సవాలు నిర్వహించారు. ఎస్టీపీపీ జీఎం డీవీఎస్ఎస్ సూర్యనారాయణరాజు మాట్లాడుతూ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. రక్షణ సూత్రాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సత్యనారాయణ ప్రసాద్, సూపర్‌వైజర్ సదాశివ, డీజీఎం రవికుమార్, పీఎం కేసా నారాయణరావు, రామశాస్త్రి, డీవైఎస్ఈ సేఫ్టీ సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

‘దేశాన్ని కార్పొరేట్లకు అమ్ముతున్న బీజేపీ’

జన్నారం: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజలపై ధరల భారాన్ని మోపుతూ దేశాన్ని కార్పొరేట్లకు అమ్ముతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం జన చైతన్య సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. బీజేపీ పాలనలో గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అశోక్, నాయకులు అబ్దుల్లా, బుచ్చయ్య, లింగన్న, జయ, విజయ, శంకర్, అంజన్న, రాజు, మౌనిక పాల్గొన్నారు.

ఉపకరణాలు పంపిణీ



పంపిణీ చేస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్

మంచిర్యాలఅర్బన్: ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు భవిత కేంద్రాలు వరం లాంటివని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ అన్నారు. గురువారం పట్టణంలోని సైన్స్ కేంద్రంలో 66 మంది దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వర్లు, సెక్టోరల్ అధికారులు చౌదరి, శ్రీనివాస్, పద్మజ, ఎస్ఐఈపీఐడీ ప్రతినిధి సమ్మయ్య, డీసీబీ సెక్రటరీ భీంరావు, ఎంఈవో పోచయ్య, డీఎస్‌వో మధుబాబు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

- మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు



పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

లక్సెట్టిపేట: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని చందారంలో మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా నిర్మాణం చేపట్టిన పాఠశాలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం తరగతి గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రెయినీ కలెక్టర్ గౌతమి, జిల్లా విద్యాశాఖ సెక్షన్ అధికారి సఫ్దర్ అలీఖాన్, ఎంపీపీ అన్నం మంగ, జెడ్పీటీసీ ముత్తె సత్తయ్య, ఎంఈవో రవీందర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

మంచిర్యాలటౌన్: మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో గురువారం ఎమ్మెల్యే దివాకర్‌రావు సీసీరోడ్లు, డ్రెయినేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనరల్ ఫండ్ రూ.40 లక్షల నిధులతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అంకం నరేష్, మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజిత్ రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పల్లపు తిరుపతి, కౌన్సిలర్ పోడేటి రాజు, సురేష్ బల్దువా, బోరిగం శ్రీనివాస్, ప్రకాశ్ నాయక్, తోట తిరుపతి, వంగపల్లి రవీందర్ రావు, శ్రీపతి శ్రీనివాస్, గోంగల్ల శంకర్, కొట్టే సత్యం,ం రవి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



చెక్కు అందజేస్తున్న వేణుమాధవ్

వేమనపల్లి: నీల్వాయి, వేమనపల్లి గ్రామ పంచాయతీలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోలి వేణుమాధవ్ పంపిణీ చేశారు. వేమనపల్లికి చెందిన ఇ.శంకర్‌కు రూ.38 వేలు, సత్యనారాయణకు రూ.38 వేలు, నీల్వాయికి చెందిన శిరీషకు రూ.16 వేలు, అజ్గర్‌అలీషేక్‌కు రూ.60 వేల చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో చామనపల్లి సర్పంచ్ జెల్ల మొండి, నీల్వాయి మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ దాగం బాపు, నాయకులు సంతోష్, హమీద్‌ఖాన్, పర్వతాలు, మోర్ల మొండి, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న వాసవీ క్లబ్ సభ్యులు

మంచిర్యాలటౌన్: మంచిర్యాల వాసవిక్లబ్, యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాటర్ ట్యాంక్ చౌరస్తాలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మానసిక దివ్యాంగుల కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ సీనియర్ ఉపాధ్యక్షులు ముక్త శ్రీనివాస్, డిస్టిక్‌వి 107 ఏ గవర్నర్ కొండ చంద్రశేఖర్, క్యాబినెట్ సెక్రటరీ అప్పాల శ్రీధర్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు దొంతుల ముఖేష్, రాచర్ల చంద్రశేఖర్, పుల్లూరి బాల మోహన్, రీజియన్ చైర్మన్ కుంకుమటి వెంకటేశ్వర్లు, జోన్ చైర్మన్ కౌెట్టి వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం



విగ్రహాలకు పూజలు చేస్తున్న సభ్యులు

శ్రీరాంపూర్: నస్పూర్ కాలనీలో పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయాల్లో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం గురువారం ఘనంగా ప్రారంభమైంది. లక్ష్మీగణపతి, శివభక్త మార్కండేయ, దుర్గాదేవి, సంతాన నాగేంద్ర, నవగ్రహ విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్నారు. మూడు రోజులు పాటు ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయి. మొదటిరోజు శాంతిహోమం నిర్వహించారు. కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు వంగ తిరుపతి, మర్రి రాజమౌళి, నాయకులు వెంగళ కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

అడిగిన ప్రతీ కూలీకి పనికల్పించాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాస్

భీమారం: అడిగిన ప్రతి కూలీకి పని కల్పించాలని ఎంపీడీవో శ్రీనివాస్ ఆదేశించారు. ఉపాధి హామీ పనులపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామాల్లో కూలీలకు వ్యవసాయరంగంలో అంతగా పనులు లభించవన్నారు. ఈ నేపథ్యంలో అందుకు తగ్గట్టుగా పనులు గుర్తించి ఉపాధి కల్పించాలన్నారు. సమావేశంలో ఎంపీవో సతీశ్ రెడ్డి, ఈజీఎస్ ఏపీవో ఎస్తర్ డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

రామాగౌడ్ మృతి బాధాకరం

భీమిని: మండలంలోని వీగాం మాజీ సర్పంచ్, ప్రస్తుత సర్పంచ్ భర్త గట్టు రామాగౌడ్ గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. గురువారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

దాడులను నివారించడంలో విఫలం

బెల్లంపల్లి: కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులపై దాడులు పెరిగి పోతున్నాయని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) రాష్ట్ర నాయకుడు మారుపాక అనిల్ కుమార్ విమర్శించారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో పాలన సాగిస్తున్నారన్నారు.

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల రిజర్వేషన్ పాలసీపై శిక్షణ

జైపూర్: సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు రిజర్వేషన్ పాలసీ అమలుపై సింగరేణి సంస్థలోని ఆరు డివిజన్‌లలో పనిచేస్తున్న ఆరుగురు ఉద్యోగులకు ఢిల్లీలో మూడురోజుల పాటు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఎస్టీపీపీ డీవైఎస్ఈ, లైసన్ అధికారి అజ్మీరా భీమా హాజరయ్యారు.

వ్యాధి నిర్ధారణ పత్రాలు పంపిణీ

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో తలసేమియా, సికిల్‌సెల్ వ్యాధిగ్రస్తులకు డీఎన్ఏ, హ్యూమన్ ల్యూకోసైట్ ఆంటీజెన్, మెడికల్ రిపోర్టులను గురువారం అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్‌రెడ్డి, కోశాధికారి పడాల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నపత్రాల లీకేజీలతో నిరుద్యోగులకు అన్యాయం

పాతమంచిర్యాల: ఉద్యోగ నియామకాల్లో అవకతవకల వలన నిరుద్యోగులకు తీరని అన్యాయం జరుగుతోందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి అరిగెల మహేష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కోచింగ్ సెంటర్‌ల వద్ద నిరసన చేపట్టారు.

కాసిపేట మండల సమావేశం వాయిదా

కాసిపేట: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం కోరంలేక వాయిదాపడింది. ఎంపీపీ రొడ్డ లక్ష్మి మినహా ఎంపీటీసీ సభ్యులు హాజరు కాలేదు. దీంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ ప్రకటించారు.